
మల్లిగాడు

ఎక్కడో ఉన్న ఓ చిన్ని జలపాతము నడిరేయి నిశ్శబ్ద వాతావరణములో గంభీరముగా ధ్వనిచేస్తున్నది. ఎక్కడో ఉన్న నక్కలు స్వేచ్ఛగా గొంతెత్తి రాగాలు తీస్తున్నవి. కీచురాళ్ళ శబ్దముతో అడవి అంతా ప్రతిధ్వనిస్తున్నది.

ఏమాత్రం అలికిడైనా ఊరి కుక్కలు బొయ్యిమని మొరుగుతున్నవి. నడిరేయి ప్రకృతిమాత ఒడిలో లోకమంతా ఆదమరచి ప్రశాంతముగా నిదురపోతున్నది.

ఊరి ప్రక్కనే వున్నది బ్రహ్మాండమైన కారడివి. పట్టపగలే సూర్యరశ్మి సైతము ప్రవే-

## తుమ్మల రాఘవరావు

శింపవీలుకాని కారడివి. కండ్లు పొడుచుకొన్నను కానరాని కటికచీకటి. అల్లిబిల్లిగా అల్లుకొన్న తీగెలు, ఆకాశాన్నంటే వృక్షములు, అటువంటి మానవదుర్భేద్యమైన కారడవిలో ప్రవేశించే మానవమాత్రుడు ఒక్కడేనని ప్రతివారూ ఘంటాపథముగా చెప్పగల వ్యక్తి మల్లిగాడు.

మల్లిగాడంటే ఆ ప్రాంతములో సింహస్వప్నము. ధైర్యసాహసాలలో నీరుత్రాగే పులి సైతము వెనుకంజవేస్తుంది. బుద్ధిలో బృహస్పతి, మాయోపాయములో సృష్టికర్తను మించినవాడు. ప్రజలలో గజదొంగని పేరుపడ్డాడు.

మల్లిగాడికి లచ్చిఅంటే ప్రాణము. తన మనస్సు నీచమైన నికృష్టపు జీవితమునకే అలవాటుపడినను లచ్చిమాటను జవదాటడు. మనస్ఫూర్తిగా లచ్చిని ప్రేమించాడు. లచ్చికి మల్లిగాడంటే దైవసమానుడు.

లచ్చికి తల్లిదండ్రులులేరు. ఊరి బయట ఒక చిన్న గుడిసె వేసుకొని, పనిపాటలు చేసుకొంటూ కాలము చేస్తున్నది. మల్లిగాడి పరిచయమయినప్పటినుండి తన జీవితానికొక భాగస్వామి దొరికినాడని ఆనందించినది. ప్రతిరోజూ రాత్రి లచ్చి, మల్లిగాడికి ఆహ్వాన చిహ్నంగా చిమ్నీలైటును బయటపెట్టి వెలుగును ప్రేమ వెలుగుగా ప్రసారము చేస్తుంది. మల్లిగాడు దానిని ప్రియురాలి పిలుపుగా భావించి ప్రేమతీరా మాట్లాడుకొని వెళ్ళిపోతూ వుంటాడు.

మల్లిగాడు రోజువలె ఆ రోజుకూడా కారడవిలోనుండి కాళరాత్రి తడుముకొంటూ ఊరివెలుపలికి వచ్చాడు. కానీ ఆ రోజు లచ్చిప్రేమవెలుగు కనుపించలేదు. మల్లిగాడికి ఆశ్చర్యం వేసింది. కారణము తెలుసుకొందామనే ఆందోళన ఎక్కువయినది. నిశ్శబ్దముగా గుడిసె దరిచేరి కిటికీనుండి లోపలికి తొంగిచూచాడు. కానీ! లోపల అంధకారములో బావురుమంటున్నది. ఏ మాత్రం సవ్వడి వినిపించుటలేదు.

గుడిసె తలుపులు బారగా తెరచివున్నవి. తడుముకొంటూ తలుపు దగ్గరకు వొచ్చాడు. తన పాదములక్రింద ఎవరిదో శరీరము నలిగినట్లైనది. వెంటనే క్రొత్త గొంతొకటి చావుకేక వేసింది. మల్లిగాడీ అపరిచితమైన కేకకు చలించాడు. ఇంతలో బయట గుబురుచెట్లక్రింద అలికిడి అయినది. మల్లిగాడిది అంతా అవగాహన చేసుకొనుటకు ఎంతోకాలము అవసరము లేకపోయింది. సంగతిఅంతా ఊహించాడు. అంతే మాయమయిపోయాడు.

గుబురుచెట్లక్రిందనుండి వచ్చిన పోలీసులు గుప్పుమని ఒక్కసారి టార్చిలైట్ల కాంతిచేత ఆ ప్రదేశము అంతా పట్టపగలు గావించారు. తమకు కావలసిన వస్తువుకోసము అంతా గాలించారు. లాఠీ కఱ్ఱలతో ప్రతిగోడను తడిమారు.

చిన్న చెట్టుకు బంధింపబడి ఉన్న లచ్చి ఒక్కసారి వకాలున నవ్వింది. ఆనవ్వు అనేక శ్రుతులు కలుపుకొని ప్రతిధ్వనించింది. పోలీసులకు ఇదేమియు అర్థం కావటములేదు. ఇప్పుడు వచ్చిన మల్లిగాడేడీ? ఇంతలో ఎలా మాయమయిపోయినట్లు? ఆ లచ్చినవ్వు అర్థముకావటములేదు. పోలీసులు ప్రశ్నలతో బుర్రలను వేడిచేసుకొంటున్నారు.

సబిన్స్పెక్టరు చేతిలో హంటరు ఝళిపిస్తూ లచ్చిపై నిప్పులవర్షం కురిపిస్తున్నాడు. "చెప్పు నీవెందుకు నవ్వావు. మేమంటే అంత పరిహాసముగా ఉన్నదా!" అ హంటరు పైకెత్తాడు. లచ్చి ఇంకా నవ్వుతూనే "మీ తెలివికి సంతోషించి నవ్వాను, ఊ" అని కొంటెనవ్వు నవ్వింది.

ఇనస్పెక్టరు మొహంపై నెత్తురుచుక్కలేకపోయింది. క్రోధంతో పళ్ళు పటపట లాడించాడు. "నువ్వు నన్నే పరిహసిస్తావా!" అంటూ గర్జించి హంటరును శక్తికొలది మోదవలెనని పైకెత్తాడు.

ఇంతలో చేతులోని హంటరు ఎలా మాయమయినదో క్షణములో జరిగిపోయినది. ఇనస్పెక్టరుకు ఆ క్రోధంలో హంటరు ఏమైనదో కూడా తెలియలేదు. లచ్చిపైనున్న ద్వేషంతో ఉద్రేకపూరితుడై చెంపదెబ్బకు చేయిఎత్తాడు. అంతే నేలకిలా పడిపోయాడు. పోలీసులు గుడ్లప్పగించి చూచుటయేతప్ప తమకండ్లెదుట జరిగిన దానికి ఏమియూ ప్రతీకారము చేయలేకపోయారు. కాళరాత్రి కీచురాళ్ల శబ్దము తప్ప ఏమియు సవ్వడి వినిపించుటలేదు.

ఇనస్పెక్టరుకు అప్పటికిగాని తెలివి రాలేదు. బట్టలు దులుపుకొంటూనే "ఫూల్స్! హంటరు ఏమైంది? నన్నెవరు క్రిందకు పడవేశారురా! అలా గుడ్లప్పగించి చూస్తారే!" అంటూ చింతనిప్పులు కురిపించాడు. పోలీసులకు ఇదంతా లీలగా గోచరించుటయేతప్ప తమకేమియు తెలియదని చెప్పి గజగజ లాడిపోతున్నారు. వారిలో ఒక జవాను మాత్రం చిరునవ్వు నవ్వుతూ తొణకకుండా అంతా పరికిస్తున్నాడు. అతనిని మాత్రము ఎవ్వరు గమనించలేదు.

పోలీసులు లచ్చిని పట్టుకొని మల్లెగాడి కోసము ప్రయత్నించుట అవివేకమని తలంచి, కట్టు విప్పకుండానే లచ్చిని అలానే వదిలేసి చేతులూపుకొంటూ వెళ్ళిపోయారు. ఆ చీకటిలో వారిలో ఒకడు మాత్రము నిలచిపోయాడు.

పోలీసు జవాను, యూనిఫారమ్‌లోనున్న మల్లెగాడు, వచ్చి ప్రియురాలి కట్లను తొలగించాడు. లచ్చి మల్లెగాడు తనకు తిరిగి లభించినందులకు ఎంతో సంబరపడినది. చకోర పక్షికి వెన్నెల కాచినట్లుగా తన బావ వక్షస్థలముపై ఆనందాశ్రువులు రాలుస్తూ ఒరిగిపోయినది.

మల్లెగాడిని చేజిక్కించుకోవాలని పోలీసు డిపార్టుమెంటు తీవ్రాన్వేషణ కొనసాగిస్తున్నది. వారి ప్రయత్నాన్వేషణ అధికమయిన కొలది మల్లెగాడి దెబ్బ కూడా ఎక్కువయినది. చివరకు ప్రభుత్వము విసిగి, వేసారిపోయి ఈ విధముగా ప్రకటన చేయించినది.

"మల్లెగాడినిగాని, శవమునుగాని తెచ్చి పోలీసు సూపర్నెంటుగారికి చూపించిన ఎడల రెండువేల రూపాయలు బహుమానము ఇవ్వబడును."

ఈ ప్రకటన అందరికీ ఆశ గొల్పినదే! కాని మల్లెగాడినిపట్టి తీసుకుపోయేటంత

## ఫూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.


జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములలో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.**







SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21. GRAMS. "ORCAS" (ESTD.1946) PHONE. 55357


# మల్లిగాడు

ధైర్య మెవ్వరికి ఉన్నది? మల్లిగాడి ఉనికి తెలిసినను బయటపెట్టేటంత అమాయకులు ఎవ్వరూ లేరు. ఆ అరణ్య పరిసర ప్రాంతములలోని ఆటవిక ప్రజలకు మల్లిగాడు దైవము వలె కష్ట సమయములందు అదుకొంటాడు.

అటవికులునవీనులు చేసే పచ్చి మోసములో పడి ఎంతో నష్టాలకు గురిఅవుతూ వుండే వారు. వారుకష్టపడి సంపాదించిన పుట్టతేనె, వెదురు, రకరకాల ఓషధులకు సరియైన ధర ముట్టచెప్పకుండానే ధనవంతులు వాటిని కొని అధికలాభాలు పొందుతుండేవారు. వారు చేసే పచ్చి మోసాలకు, అన్యాయానికి ప్రతీకార వాంఛకు పూనుకొన్నాడు మల్లిగాడు.

ఒక్క ధనవంతులసొమ్ము కొల్లగొడుతూ వుండేవాడు. ఆ సొమ్ముతోనే తన సహచరులను, ఆటవికులను పోషించుతూ వుంటున్నాడు. ప్రభుత్వము ఇస్తానన్న రెండు వేల రూపాయలకన్న తమ మల్లిగాడు ఎన్నో వేల రూపాయల విలువకలవాడు తమకు. ఎవ్వరును మల్లిగాడినిపట్టి ప్రభుత్వమునకు అప్పగించే బాధ్యత నెత్తినవేసుకొని తమ నాయకునికి అన్యాయము తలపెట్టలేక పోయారు.

ఒకనాడు పోలీసుస్టేషనుకు ఒక వింత వ్యక్తి వచ్చాడు. చింపిరి గడ్డము, చినిగి పోయిన వస్త్రాలతో కనపడుతున్నాడు. తనకు మల్లిగాడి స్థావరము తెలుసునని చెప్పి పోలీసులకు నమ్మకము కలిగేటట్లు చెప్పాడు. తమ పన్నాగము కొట్టెవిరిగి చేతిలోపడినట్లుగా తలంచారు పోలీసులు. మల్లిగాడిని పట్టుకోవలెనని పన్నాగాలతో నూతనవ్యక్తి వెంబడి బయలుదేరారు.

ఆ నూతనవ్యక్తి పోలీసులను అటుత్రిప్పి, ఇటుత్రిప్పి చివరకు కారడవిలోనికి తీసుకొని వెళ్ళాడు. అప్పటికి వారికి కాళ్ళు తీత ప్రారంభమయినది. ఒకవైపు మల్లిగాడు ఎక్కడనుండి ఊడిపడతాడో అనే భీతితో కూడలిపోతున్నారు. కారడవి మధ్యకు వచ్చారు. నూతన వ్యక్తిమాత్రము తొణకకుండా ముందుకు పోతూనేవున్నాడు.

ఉన్నట్లుండి ఆ నూతనవ్యక్తి ఆగిపోయాడు. పోలీసులుకూడా తమ గమ్యస్థానము చేరుకొన్నంత సంబరంతో చెట్టు, పుట్టలు గాలించడము మొదలెట్టారు. హఠాత్తుగా పెద్దనవ్వు ప్రతిధ్వనించినది. చెదరిన తేళ్ళవలె పోలీసు లంతా తమ చూపులు అటు వైపు మరల్చారు. ఆశ్చర్యము! నూతనవ్యక్తి స్థానే మల్లిగాడు కోరమీసము దువ్వుతూ, చిరునవ్వులు చిందిస్తున్నాడు.

మల్లెగాడి చిఱునవ్వులే తమపాలిట మృత్యుదేవత నవ్వులుగా గోచరించాయి పోలీసులకు. ఈ హఠాత్ సంఘటనకు తాము వచ్చిన కార్యమే మఱచిపోయారు. భుజాన తగిలించుకొన్న తుపాకులు చేతిలోనికి వచ్చుటకు నిరాకరించాయి. చచ్చు దద్దమ్మలవలె మల్లెగాడినుండు మోకరిల్లారు. తలవంచుకొని వచ్చినదానికి తిరోగమించారు.

ఈ సంఘటనఅంతా పోలీసు ఇనస్పెక్టరు విని తన బలగముయొక్క అసమర్థతకు వాపోయాడు. అప్పటినుంచి ప్రతి పల్లెలోను మల్లెగాడిని పట్టుకొనుటకు కాపు ఎక్కువయినది. లచ్చిని పట్టుకొని మల్లెగాడి ఉనికిని తెలుపమని ఎంతో పీడించారు. కానీ! లాభము లేకపోయింది.

చాలాదినములనుండి లచ్చికి, మల్లెగాడి దర్శనభాగ్యమే లభింపలేదు. ఈ నికృష్టపు జీవితముకంటే స్వతంత్రముగా ఎక్కడికి అయినా పోయి హాయిగా జీవించవలెనని ఉవ్విళ్ళూరుతూ మల్లెగాడి పునర్దర్శనమునకు ఎదురుచూచుచున్నది లచ్చి. సరిగా ఆహారము తీసుకొనుట మానివేసి కళ్ళల్లో వత్తులు వేసుకొని మల్లెగాడికొరకు పలువరిస్తున్నది.

మల్లిగాడికి ఇదివఱకటిఅంత స్వేచ్ఛ లభించుటలేదు. ఎప్పటనున్నను తనవెనుక పోలీసుల పీడ తప్పుటలేదు. లచ్చిని కలుసుకొని ఒక్కసారి తనివితీరా మాట్లాడితే చాలనుకొనేవాడు. తనకోసము లచ్చిని ఎంత బాధపెట్టుతున్నారో అని విచారము వ్యక్తము చేసేవాడు. తనలచ్చిని దూరప్రాంతములకు తీసుకొనిపోయి ఇకనైనా సుఖపెట్టవలెనని ఉవ్విళ్ళూరుతుండేవాడు.

ఒకనాడు రాత్రి ఒంటరిగా మల్లిగాడు తెగించి లచ్చి గుడిసెదగ్గఱకు చేరుకున్నాడు. లచ్చి ప్రేమపూర్వకముగా స్వాగతమిచ్చి బావ ఒడిలోనికి జారగిలబడినది. మల్లిగాడు ఎన్నడూ అనుభవించని తీయని అనుభూతి ఈనాడు లచ్చిలో కనుపించి తన్మయుడయిపోయాడు. లచ్చి మల్లిగాడిపై పరవశముతో వాలిపోయింది.

ఈ శాంతముగా నిశ్శబ్దవాతావరణములో పెనుతుఫానురేగే సూచనలుగా గుబురుచెట్ల నల్లనినీడలందు చప్పుడయినది. ఒక్కొక్క ఎఱ్ఱటోపీ భయంకరముగా ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నది. గుడిసె చుట్టూ ఎఱ్ఱని టోపీలు మసలుతున్నాయి. ఒక్కొక్క అడుగే సింహపు పంజా చూపుగా ముంగుకు వస్తున్నారు.


మల్లెగాడు ఇదంతా తెలుసుకొన్నాడు. తన కిక ఈ స్వేచ్ఛాభూమిలో నీళ్ళు లేవనుకొన్నాడు. గత్యంతరములేక వారికి లొంగిపోవటమే ఉత్తమమని నిర్ణయించుకొన్నాడు. తన అంతిమ నిర్ణయము లచ్చికి తెలియచేసినాడు. లచ్చి తమచుట్టు క్రమ్ముకొన్న కారుమేఘాలు తొలగిపోయేకాలము దాటిపోయినదనుకొన్నది. కానీ! లచ్చి, మల్లిగాడిని తను జీవించివుండగా వారికి చిక్కనివ్వకూడదని నిర్ణయించుకొన్నది.

గుడిసె బయటకు వెళ్ళుటకు సిద్ధముగా నున్న మల్లెగాడికి లచ్చి అడ్డము నిల్చుని ఒక్క అడుగు ముందుకు వేయనీయలేదు. మల్లిగాడు లచ్చి ప్రయత్నములు పిచ్చి ప్రయత్నములుగా తలంచాడు. ప్రక్కనే ఉన్న చిమ్నీలైటు లచ్చి అందుకొని పూరికి అంటించినది. మల్లెగాడి కిదంతా లచ్చియొక్క పిచ్చిచేష్టలుగా గోచరించి నిర్ఘాంతపడి చూస్తున్నాడు. చూస్తూ వుండగనే ఎఱ్ఱని మంటలు గుడిసె నలువైపులకు వ్యాపించాయి.

ఎఱ్ఱని మంటలు మింటిని తాకుతూ ఎఱ్ఱటోపీలను వెక్కిరించాయి. ఆ వెలుగులో ఎఱ్ఱటోపీల కాంతి ఇంకా ఎఱుపయినది. టోపీల కదలిక కూడా క్షణక్షణానికి ఎక్కువయినది. చూస్తూఉండగనే గుడిసె అగ్నికి ఆహూతిఅయి బూడిదయినది.

పోలీసులు తమకు కావలసిన వస్తువు కోసము బూడిదను అటూ ఇటూ కదలిస్తున్నారు. తమ శోక్యము లేకుండానే మల్లెగాడు అతి తేలికగా ప్రాణాలు కోల్పోయినందులకు సంతోషిస్తూ వుండగా తూర్పు దిక్కున ఎఱ్ఱని రెండు మంటలు వేగముగా వెళ్తున్నాయి.

పోలీసులు ఆశ్చర్యముతో ఆవైపే నోళ్లు తెఱచుకొని చూస్తూవుండిపోయారు. ★

వందలాది "ఇంటింటా స్వంత గ్రంథాలయం" ప్రణాళికను గురించి ప్రజావాణి ఉత్తరములలోనుంచి

"ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక రూపేణా తమరు ఆంధ్రులకు చేయ మద్యమించిన సేవ అపూర్వము, అమోఘము"

చందాదారుడు : శ్రీ కె. విశ్వనాథనాయుడు, తంజావూరు.

"రాష్ట్రంలోనే కాకుండా బయటి ప్రాంతాలలోని మావంటివారికి నూతనోత్సాహాన్ని పోసింది."

చందాదారుడు : శ్రీ ప్రభాకర్, వెస్టుబెంగాల్.

"మీరు తలపెట్టిన యీ సత్కార్యమునకు భగవంతుడు మీకు ఆయురారోగ్య, ఐశ్వర్యములనిచ్చి కాపాడుగాక! నేనే గాక నా స్నేహితులచే గూడ చందాలు కట్టించెదను."

చందాదారుడు : శ్రీ మోటూరి రామశంకరప్రసాద్, రేపల్లె.

"Your enterprise is very encouraging. My children have taken it as a boon."


*Subscriber :* Sri S. V. Avadhanulu, Srikakulam

వివరములకు 32 x 33 పేజీలు చూడండి

PAKCO పాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ డీజిల్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయు ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* [illegible]గా పనిచేయును
* ఫాస్కొ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone : 3617 పోస్టు బాక్సు నెం. 8, 178 79 బ్రాడ్వే, మద్రాసు-1